21st century

mobile 99484 31333
mobile 510 323 666



Make AndhraJyothy as your homepage

**Properties In Hyderabad**
Looking For Luxury Apts Within Your Budget? Send Us Your Queries Now!

**Looking for Govt. Jobs?**
Immediate Requirement in Offices. Submit Your Resume Free Now!

Ads by Google

**Jobs In Andhra Pradesh**
Find 200000 Jobs In Andhra Pradesh Upload Your CV and Get Placed

**Honda Cars in India**
Pics, Specs, Features, Reviews, Comparisons & Great Deals on Honda

Referral Ads by Google



## ప్రజావాణి ఆన్‌లైన్ లో ఉంచండి : కలెక్టర్

(ఆన్‌లైన్ కలెక్టరేట్- అనంతపురం) ''ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను... వాటి పరిష్కారం కోసం చేపట్టిన చర్యల గురించిన వివరాలను 'ప్రజావాణి' ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా పొందుపర్చాలి. వివిధ శాఖలకు సంబంధించి 557 ఫిర్యాదుల్ని 'ప్రజావాణి' కింద పంపిస్తే కేవలం 20 వాటిపై మాత్రమే పరిష్కార చర్యలు తీసుకున్నట్లు ఆన్‌లైన్‌లో ఉం చారు. ఇదేమన్నా పద్ధతా'' అంటూ అ ధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. పది రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రీవెన్ డే సందర్భంగా రెవె న్యూ భవన్‌లో సోమవారం ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చాము.. 'ప్రజల ఫిర్యాదులు... సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం 'ప్రజావాణి' ఆంధ్రప్రదేశ్ అనే ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది.

ఇందుకు అనుగుణంగా ప్రతి జిల్లా అధికారి కార్యాలయంలో ఒక ఉద్యోగి, ఒక టైపిస్టు, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌కు శిక్షణ ఇవ్వడం జరిగింది కదా? అయినా చాలా కార్యాలయాల్లో విధానం అమలులో శ్రద్ధ చూపడం లేదు. ఇలా అయితే ఎలా? సమస్య పరిష్కారానికి ఏ చర్యలు తీసుకున్నారు... వాటి పరిస్థితి ఏమిటనేది ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో ఉంచాలి'అని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. 557 పంపితే... 20 ఉంచారు 'ప్రజావాణి కింద మొత్తం 557 ఫిర్యాదులను వివిధ శాఖల జిల్లా అధికారులకు పంపించాము. అయితే మీరు చేసింది ఏమిటి..? కేవలం 20 ఫిర్యాదులపై మాత్రమే పరిష్కార చర్యలను ఆన్‌లైన్‌లో ఉంచారు. మిగిలిన వాటిపై కూడా వెంటనే పరిష్కార చర్యలు చేపట్టి ఆ వివరాలను పది రోజుల్లో అప్‌డేట్ చేయాలి'అని అధికారులను కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. ఎంపిడిఓలకు, జడ్పీ సిఇఓకు, తహసిల్దార్లకు సంబంధించిన వాటిపై డి ఆర్ ఓకు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయండని సూచించారు. ఫిర్యాదులపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టండి ప్రజా ఫిర్యాదులపై ఆయా శాఖల జిల్లా అధికారులు లేదా క్షేత్ర స్థాయి అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు. పరిష్కార మార్గం ఉన్నవాటిని వెంటనే పరిష్కరించి.. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలని పేర్కొన్నారు.

జనవరిలో ధర్మవరం కాలువకు నీరు